

వంశవృక్షం

ఆర్. సీతారామారావు

శ్రీకాకుళం వార్షికోత్సవాలకు చివరిరోజు అది.

ఆ రోజు నాటకానికి కావల్సిన సరంజామా అంతా రిక్షామీద పెట్టించుకొని కాలేజీ ఆవరణలో అడుగుపెట్టాడు — ప్రెసిడెంట్ అసోసియేషన్ సెక్రటరీ—మిస్టర్ గిరీశం—

[illegible] 'మిస్టర్! మీరేనా గిరీశం!' అన్నాడు [illegible] గిరీశం వెనక్కి తిరిగి [illegible]

[illegible]

ఇంకొన్ని చూసుకొని, స్టేజీలోంచి బయటకు వచ్చేసరికి అర్ధగంట దాటింది—గిరీశానికి.

అప్పుడు జ్ఞాపకంవచ్చింది, శిరీష అరగంట క్రితం కబురంపిన విషయం. గాలిపీల్చుకుని గిరీశం తాపీగా ఆడపిల్లల గదివైపు నడిచాడు.

ఆవరణలో ఇద్దరు రెండుజడల అమ్మాయిలు దెబ్బలు కొట్టుకుంటున్నారు. వారిని చూస్తూ మరికొంతమంది ఏదో చెప్పుకుంటూ నవ్వుకుంటున్నారు. కానీ—అక్కడ శిరీషమాత్రం లేదు. లోపల ఏమన్నా ఉందేమోనన్న ఉద్దేశ్యంతో ఒక రెండుజడల అమ్మాయిని గిరీశం పిల్చి—'కాస్త శిరీషను పిలుస్తారా!' అన్నాడు.

ఆమె లోపలికి వెళ్ళి శిరీషతో వచ్చింది.

శిరీష కోపంతోవుందేమో మొహం ఎర్రగా వుంది. గాలికి ఉంగరాలజుట్టు మొహంమీద పడుతున్నందు మరింత బాగున్నట్టుగా — అనిపించింది గిరీశానికి.

'పదండి' అని [illegible]

వెళ్ళిపోయింది. గిరీశం ఆమెను అనుసరించాడు.

'ఎందుకో పిలిచారు?' తాపీగా గిరీశం అడిగాడు.

'అదే ఆ విషయంగురించే' శిరీష కండ్లలోని మెరుపులు బాణాల్లావచ్చి గిరీశానికి గుచ్చుకున్నాయి.

'ఏవిషయం ?' తెలియనట్లుగా గిరీశం అడిగాడు.

'మా డ్రామా విషయం'—వెంటవైపు చూస్తూ శిరీష అన్నది.

మీరు డ్రామావేస్తున్నారా?

రెప్పలెత్తి కళ్ళలోకి అతనివైపు చూసింది ఆమె.

'గిరీశంగారూ! మీరే తెలివిగలవారమని భ్రమపడకండి. మేము డ్రామా వేస్తున్నామన్న విషయం—అసోసియేషన్ సెక్రటరీ అయిన మీకు తెలియక పోవడం కేవలం విచిత్రం—మీరే మా నాటకను స్టేజ్ చెయ్యకుండా ఉండేందుకు అబ్జక్ట్ చేస్తున్నట్లుగా—శైలజ చెప్పిన విషయం యిప్పుడు నమ్మాల్సి వస్తోంది.'

గిరీశం ఏమీ మాట్లాడలేదు. కాసేపయిం తరువాత — 'అవును—మీరన్నది నిజమే—కాలేజి ప్యానల్‌క్రింద మీరు ప్రదర్శించటానికి వీలు ఒప్పుకోలేదు' — అన్నాడు.

'అయితే మీరు చెప్పేవన్నీ' [illegible] నన్నుమాట — 'ఆడవాళ్ళకి మగవాళ్ళలా— ఆడలేరు' అనే అర్థంలేని కబుర్లు, 'ఎంకరేజ్‌మెంట్— కాంపిటీషన్స్'లో ప్రైజులు సంపాదించడానికి—' అంటున్నట్లుగా గిరీశాన్ని చూసింది శిరీష.

గిరీశం ఆమె మాటలకు నవ్వుతున్నట్లుగా [illegible]

[illegible] చెప్పింది శిరీషకు — అర్థం [illegible] అతని నవ్వును చూస్తే.

'మా ప్రిపరేషన్స్, రిహార్సల్స్ అన్నీ దండుగే నంటారా' శిరీష ఉడుకుమోత్తనంగా అడిగింది.

గిరీశం తలూపాడు.

'నీ మూర్ఖంగా ఎట్లా స్టేజ్ వేయలేమా' అనుకుంటూ ప్రిన్సిపాల్‌గదివైపు శిరీష విసురుగా నడిచిపోయింది.

గిరీశం మాట్లాడలేదు. అతను స్టేజీలోకి వెళ్ళి అక్కడ ఒక కుర్చీవుంటే అందులో కూలబడ్డాడు. సాయంత్రం కావాల్సిన నాటకానికి అన్నీ హంగులూ విద్యార్థి వాలంటీర్లు ఏర్పాటు చేస్తున్నారు.

అతనికి శిరీష జ్ఞాపకం వచ్చింది. ఆమె ప్రిన్సిపాల్‌రూమ్‌వైపు కోపంగా నడిచి వెళ్ళిన దృశ్యం—నవ్వుతెప్పించింది.

వార్షికోత్సవాలు అతివైభవంగా జరుగుతవని ఆ కాలేజీకి పేరు. పేరొందిన ప్రముఖులు వచ్చి విద్యార్థులకు సందేశాలు యివ్వడం అనాదిగా వస్తున్న ఆచారం. ఆ మూడురోజులూ — ప్రోగ్రామ్స్ చూస్ అతిథులకూ— విద్యార్థులకూ తీరికంటూ ఉండదు.

ఆ నాటిని నిర్వహించేవారి సంగతి చెప్ప నవసరంలేదు. ప్రముఖుల సందేశాలతోపాటు యిటు విద్యార్థులనూ, అటు బయటనుంచివచ్చే ప్రేక్షకులనూ అమితంగా ఆకర్షించే నాటకాలలో—

—మంచి నాటకాన్ని చూడదల్చుకున్న అతి

46-వ పేజీ చూడండి

త్రిలో ఉన్నప్పుడు—మావూరి జమదగ్నిగారి కోడలు వేంకటమహాలక్ష్మమ్మ అదేవార్డులో ఉందిట" అని ఒకసారి "అప్పుడే ఇక మీ తోడి కోడలికి తనకింక పిల్లలు కలిగే భాగ్యం ఉండదని నమ్మకంగా తోచిందట" అని మరోసారీ, ఈవిధంగా ఆమె సంభాషణ సాగించింది

లలితాంబకి, కృష్ణవేణమ్మమాటలు గుండెల్లో పిడుగుల్లా తగులుతున్నాయి ఆమెకి భర్తమీద విశ్వాసంగాని, రాజ్యలక్ష్మిమీద జాలిగాని రాలేదు అయినా సావిత్రిముందు తన పరువు ప్రతిష్ఠలు సర్వనాశనం అవడం ఇష్టంలేదుగనుక లోపల లోపలనే మండిపోసాగింది

"అత్తయ్యా ! మొదట నువ్వు ఎంట లావి. పాపం, యేవేళ వనగా విన్న మధ్యాహ్నం గుప్పెడు మెతుకులు తిన్నారో మీరు" అన్నది అవసరం లేక పోయినా నూతి దగ్గరకి వెళ్ళిపోయింది.

32

సూర్యం శలవుకాగితం చూసి శంకరం గారు ఆశ్చర్యం ప్రకటించేరు

"ఔనండీ ! మా బామ్మ పడిపోయిందండీ !" అన్నాడు సూర్యం

"సాయంకాలం నేనూ వస్తాను, చూసి వెళతాను అధైర్యపడకు దేవునిమీద భారం వెయ్యి వెళ్ళు . . వెళ్ళు . " మన్నారు శలవు గ్రాంటు చేసి మళ్ళీ వెనక్కి పిలిచి "అన్నట్లూ, మీ యింట్లో ఎంట యెవరూ ?" అని అడిగేరు

"మా మేనమామ కూతురున్నదిలెండి" అన్నాడు సూర్యం

శంకరంగారు మాటాడలేదు

సూర్యం వెడుతూ రీటాతో చెప్పేడు "ఓ !

విడీ విడని చిక్కులు

సారీ ! మిస్టర్ సూర్యమ్ . . ." అని, సానుభూతి ప్రకటించింది రీటా

మంగపతి అప్పుడే వస్తూ "ఏం గోపాలుడూ ! తాళాలు వేస్తున్నారేం ! ఏం కథ ?" అన్నాడు సూర్యం ఒళ్ళు మండించుకుని, ఇంగ్లీషులో "నేను వెళ్తున్నా" నన్నాడు

మంగపతి ఉలిక్కిపడి, తనప్రక్కగా దూసుకుపోయిన సూర్యాన్ని కళ్లజోడు తీసి, సందు మలుపు తిరిగేదాకా పరికించి, తన సీట్లోకి వెళ్లిపోయేడు

సూర్యం అదే దారిలో డాక్టర్ని కలిసికొని అతగాణ్ణి వేగరపెట్టి కూడా యింటికి తీసుకొచ్చేడు

డాక్టరు ఇంజక్షను యెక్కిస్తూ "మిస్టర్ సూర్యం! యీవిడ దగ్గిరేనా మీరు చిన్నతనం నుంచి పెరిగేరు ?" అన్నాడు. ఆ ప్రశ్నకి కారణం సూర్యంలో నరసమ్మగారి గురించి, హద్దుమీరిన ఆందోళన కనపడడమే "ఔనండీ ! మా బామ్మే నండీ నా కంతాను" అని సూర్యం యింజెక్షను యిస్తున్నపుడు, బామ్మకేసి చూడలేదు అటు మొహం తిప్పేసుకున్నాడు

"డోంట్ వరీ ! .. షియాజ్ ఓ కే ... నొప్పి రెండు, మూడు రోజులుంటుంది ... యెంతైనా ఓల్డ్ యేజ్ కదూ ?" అన్నాడు డాక్టరు

డాక్టర్ని సాగనంపి వచ్చి సూర్యం నరసమ్మగారి మంచంమీద కూచున్నాడు

నరసమ్మగారు ఆప్యాయంగా తన చెయ్యి అతగాడి ఒళ్లో ఉంచి "ఆఫీసుకి శలవు పెట్టేవురా ?" అన్నది

తయారైపోడు.

"పాపం నిర్మలని యిబ్బందిపెట్టడం యిష్టం లేదే నాకు" అన్నాడు సూర్యం బామ్మ చేతి వేళ్లను లెక్కిస్తున్నట్లు తన కుడిచేత్తో తాకుతూ.

"పేరుకుదగ్గ నైజందా ఆ పిల్లది . . భగవంతుడు మరి ఎందుచేతను చల్లనిచూపు చూసేడు కాదో తెలియదు "—

నరసమ్మగారి మాటల్లో, ఆమెకు యీ రెండు రోజుల్లోనూ ప్రత్యేకంగా నిర్మలమీద కలిగిన సానుభూతీ, వాత్సల్యం, ద్యోతకం కాగా, సూర్యం ఆనందించేడు

అంతలో మీనాక్షి వచ్చి "ఇదుగో గ్లూకోజు... ఆవిణ్ణి మాటాడించొద్దు . నువ్వు కాఫీ తాగుతావా ?" అని సూర్యాన్ని అడిగి, నరసమ్మగారికి చెంచాతో గ్లూకోజు పట్టడానికి ఉపక్రమించింది.

"నే పడతానులే" అన్నాడు సూర్యం ముందుకి ఒంగి మీనాక్షివద్ద గ్లా సందుకోబోయాడు

"అక్కర్లేదు సావయ్యా " మీనాక్షి చనువుగా విదిలించింది

సూర్యం అదోలా ఐ అక్కడ్నుంచి దూరంగా వెళ్లి కుర్చీలో కూచున్నాడు

నిర్మల వచ్చి "ఎలా ఉందండీ ? బామ్మగారికీ" అన్నది మీనాక్షి నుద్దేశించి

"రావే తల్లీ రా ! నీ చలవే ననుకో . నాకు యింకా మావాడిని ఓ యింటివాడిని చేసే ఆయువుంది " అంటూ నరసమ్మగారే పలకరించింది.

ఆమె మాటలకి సూర్యం, మీనాక్షీ, నిర్మలా, ముగ్గురూ అదోలా సిగ్గు నభినయించేరు ఎవరూ సమాధానంగా పెదవి విప్పలేదు.

(సశేషం)

మానులు కాలేజీ వార్షికోత్సవాలకోసం ఎదురు చూడటంకూడా కద్దు. నాటకాలలో పాత్రధరించే విద్యార్థులు గ్రూపులుగా చీలిపోయి, అరడజను నాటికలను తయారుచేసి ఆ మూడురోజులూ ప్రదర్శించటం—అక్కడి సంప్రదాయం

రెండేళ్లనుంచి విద్యార్థినులుకూడా ముందుకు వచ్చి నాటకాలలో వేషాలు వేయుటం— రోడ్డు సైడు రోమియోలకూ—ఆడపిల్లలను ఏడిపించాలనే ప్రత్యేకాభిమానంగల పోకిళ్లా విద్యార్థులకూ—ఈ అయిటం ఒక ప్రత్యేకాకర్షణ

ఆడపిల్లలు మొదటిసారిగా వేషంకట్టి స్టేజీ మీద తిరిగినప్పుడు ఆ ఏడు కుర్రకారంతా పిల్లి కూతలూ, గుర్రపు సకిలింతలతోనే సరిపుచ్చారు మరింతగా గొడవచేస్తే ఆడపిల్లలు బెదిరిపోయి యిహ నాటకాలకు నమస్కారంచేసి, పుస్తకాలు పట్టి పరీక్షల్లో ఫస్టుక్లాసులు సంపాదించడంలో మునిగిపోతారని— ఆడపిల్లల తండ్రులకు లగి సంతోషకల్గించే విషయం అయి వుండవచ్చుకానీ మగసబ్జు తండ్రులుమాత్రం— ఆ ప్రక్కింటి అతనుగానీ, లేకపోతే ప్రక్కవీధి శ్యామలంగా ఫస్టుక్లాసు తెచ్చుకున్నందుకు అభినందిస్తూ— తమను పెట్టిగడ్డిని భరించి నమలటం ఒకవిధంగా దుర్భరం కాబట్టి— ఆనాటి విద్యార్థులు అంతగా

వార్షికోత్సవం

17— వ పేజీ తరువాయి

బరితెగించరేదని కొంతమంది ఉద్దేశ్యం ఏది ఏమయినప్పటికిని ఆ ఏడు అంతగా అల్లరి జరగలేదనేదిమాత్రం ఖాయమయిన విషయం

ఇహ రెండవసంవత్సరం కొస్త గడుసరి కుర్రకారు ప్రవేశించి — కాలేజీ వార్షికోత్సవాలలో మూడవరోజును అంటే ఆడపిల్లలు నాటికను ప్రదర్శించేరోజును, దీపావళి పండుగగా భావించి బాణాసంచా కాల్చి— చూడవచ్చిన ప్రేక్షకులనే కాకుండా, స్టేజీమీదున్న పాత్రధారిణులను కూడా వాడలగొట్టేశారు ఏ కాకరపూవొత్తులో, వెన్నెల మడుగులో కాల్చినట్లయితే ఎవరికీ అంతగా ఇబ్బంది ఉండకపోయేది కానీ కుర్రవాండ్లు ఆరోజు 'బాంబుల పండుగ' చేసుకున్నారు. పాపం — స్టేజీ మీదున్న అమ్మాయిలు నోరువిప్పి ఏదో డైలాగుచెప్ప బోవటం— 'ఢాం' మని ఎక్కడినుంచో బాంబు పేలడం—తళుక్కున ఫ్లాష్‌బల్బు మొహంమీద మెరవటం—వారు ఉక్కిరి బిక్కిరి అయి వచ్చిన డైలాగు కాస్త మరిచిపోయి మే—మే మనటం

ఈ రభసంతా ప్రక్కగా కూర్చునివున్న ఆడపిల్లలకు— తమజాతికి జరుగుతున్న అన్యాయానికి బాధకల్గింది— కానీ ఏం చేయగలరు?

విద్యార్థిలోకంమాత్రం (కొద్దిమంది తప్ప) సంతోషసముద్రంలో మునిగిపోయి, ఈ మహత్కార్యాన్ని నిర్వర్తించిన ఘనులను శ్లాఘించి— పుష్పమాలాలంకృతులను చేయలేదు కానీ— జేజేలు పలికింది.

క్రిందటి సంవత్సరం ఆడపిల్లల నాటిక అవిధంగా రసాభాసయింది. ఈ సంఘటన విద్యార్థినులలో తీవ్ర సంచలనాన్ని రేపింది

నాటకాలకు స్వస్తిచెప్పి వార్షికోత్సవాలలో అసలు అంటించుకోకుండా విద్యార్థినులు వుంటారనుకొని అంచనాలు వేసిన కొంతమందికి తీవ్రమయిన ఆశాభంగం కలిగింది. ఆడపిల్లలలో పట్టుదల పెరిగి — ఈసారికూడా వార్షికోత్సవాలలో ఎటువంటి జంకూ లేకుండా పాల్గొనాలి —తమ పౌరుషం నిరూపించుకోవాలనే జిగీష వారిలో పెరిగింది శిరీష నాయకత్వంలో వారికి కావాల్సిన అన్ని హంగులూ పూర్తి అయినవి. చిన్న నాటకాన్ని కష్టపడి తయారుచేశారు ఆఖరి రోజున ప్రదర్శించడానికి

గిరీశం ఆ ఏడు కళాశాల డ్రమెటిక్ అసోసియేషన్ శెక్రటరీగా అత్యధిక మెజారిటీతో

ఎన్నికయ్యాడు. విరుడు జరిగిన రభసలకు బాధపడిన కొద్దిమందిలో అతనొకడు. వార్షికోత్సవాలు ఎటువంటి గొడవా జరుగకుండా విజయవంతం కావాలంటే — ఆడపిల్లల నాటకానికి పర్మిషన్ ఇవ్వకుండా ఉండటమే మంచిదని అతని ఉద్దేశ్యం. ఆరోజు నాటకంలో వేషంకట్టిన ఆడపిల్లలు తమకు జరిగిన అవమానానికి కళ్లనీళ్లపర్యంతం అయితే — గిరీశం మనస్సు కలుక్కుమంది. సిగ్గుతో తలవంచుకున్నాడు సోదర విద్యార్థుల గొప్పవనికి—

శిరీష ఆడపిల్లల ప్రతినిధిగా ఆఏటి యూనియన్‌కు ఎన్నుకోబడింది— తాము అవమానింపబడినామనే పౌరుషంతోనూ, విద్యార్థులకు బెదిరితే ఇంకా లోకువ అవుతామనే ఉద్దేశ్యంతోనూ, నాటిక కమతరహైన వేయటానికి నిశ్చయించుకుంది. పైగా అందులో ఒక ముఖ్యపాత్రను నిర్వహించటానికి నిర్ణయించుకుంది గూడా—

గిరీశం తనదగ్గరికివచ్చిన ఆడపిల్లలకు అన్ని విషయాలూ సవిస్తరంగా తేటతెల్లం చేశాడు. నాటిక ఆడపిల్లలు వేయకుండా ఉంటేనే మంచి దనీ— గొడవలను ఆపటం కష్టమయినపనీ— ఒకవేళ ఏమయినా అల్లరులు సంభవిస్తే— అప్పుడు చేతులుకాలినతరువాత ఆకులు పట్టుకోవడం— అర్థంలేని పనని '

అసోసియేషన్ బ్యానరుక్రింద వేయటానికి పర్మిషన్ తీసుకోవటానికి వచ్చిన విద్యార్థినుల ప్రతినిధివర్గం గిరీశం మాటలను అర్థంచేసుకోకుండా అపార్థాలు తీసింది. సెక్రటరీ అయ్యాడనే బడాయితో అట్లా ప్రవర్తిస్తున్నాడని — శిరీషకు మారిపోశారు.

అంతకుముందు జరిగిన ఎలక్ష్యాషన్ కాంపిటీషన్సులో 'ఆడవాళ్ళకి సమానహక్కులూ— ఆదర్శాలను' గూర్చి అద్భుతంగా మాట్లాడి బహుమతిని కొట్టేసిన గిరీశం ఉపన్యాసానికి విపరీతార్థాలు తీసి— ప్రైజు కోసం పడిన పాట్లని— ఈసడింపుతో పక్కున నవ్వుకున్నారు. మొదట శిరీష నమ్మలేదుకానీ — ఇప్పటి గిరీశం ప్రవర్తనను చూసి నమ్మక తప్పిందిగాదు.

కళ్ళు మూసుకొని ఏదో ఆలోచిస్తున్న గిరీశాన్ని కాలేజీ ప్యూను వచ్చి తట్టి 'మిమ్మల్ని ప్రిన్సిపాల్ గారు పిలుస్తున్నారు' అనేకబురు అందజేశాడు. గిరీశం బడలికగా 'వస్తున్నాను పద' అని అతని వెంబడి ప్రిన్సిపాల్ గదిలోకి దారితీసాడు.

గదిలో ప్రిన్సిపాల్‌గారు శిరీషతో ఏదో మాట్లాడుతున్నవాడల్లా ఇతన్నిచూసి రమ్మన్నట్టుగా సైగచేశారు.

ఫ్యాను చల్లటిగాలికి గిరీశం శరీరం కాస్త కొవ్వరిల్లింది. ఉల్లాసంగా ఉండటానికి ప్రయత్నం చేస్తూ ప్రక్కనేఉన్న శిరీషవైపు చూశాడు. ఆమె అతనివైపే చూస్తున్నది.

ఫిర్యాదుచేసి తీర్పుకోసమని ఎదురుచూస్తున్నట్టుగా వున్నాయి ఆమె చూపులు.

కాసేపు ఎవరూ మాట్లాడలేదు. ఫ్యాను బర్రు' మనే శబ్దమే అక్కడినిశ్శబ్దాన్ని భంగపరుస్తున్నది.

రెండునిముషాలయినతరువాత ప్రిన్సిపాల్ తలెత్తి 'మిస్టర్— గిరీశం' అన్నారు.

'వాట్ సార్!' అన్నాడు గిరీశం.

ప్రిన్సిపాల్ చిన్నగా నవ్వి— 'నీకు తెలుసనుకుంటా శిరీష ఎందుకు నావద్దకు వచ్చిందో'— అన్నాడు.

గిరీశం బుద్ధిమంతుడిలా తలవూపాడు.

'మరి కాలేజీ బ్యానరుక్రింద వాళ్ళ నాటకాన్ని వేయనీయకుండా ఉండాలనే నీ ఉద్దేశ్యం నాకు బోధపడలేదు — ఏదో అబ్జక్ట్ చేస్తున్నావట' చాలా నెమ్మదిగా మాట్లాడాడు ప్రిన్సిపాల్.

మీ కింకా జ్ఞాపకముందనుకుంటా — విరుడు జరిగిన రభసంతానూ మన కాలేజీ విద్యార్థులు ఆహ్వానింపబడిన గెస్టుల్లముందర తిరిగి ఇంకొకసారి అవమానింపబడటం — కాలేజీకి అప్రదిష్ట సార్—అదీగాక ఏదన్నా జరిగితే లేడీస్ నొచ్చుకోవటం —పెద్ద న్యూసెన్సు సార్!' కొద్దిగా ఆవేశంగా మాట్లాడాడు గిరీశం.

"మనిద్దరం అనుభవించిన మధురక్షణాలు మర్చిపోలేను!" అతడామెతో అన్నాడు.

"ఏం డయిరీలో రాసుకున్నారా?"

"డయిరీ దేనికి? చెక్ స్టబ్బులు చాలవూ".

జె. జయరాం (తెనాలి)

'ఈఏడుకూడా ఆ విధంగానే జరుగుతాయని మన మెందుకు అనుకోవాలి?' ఎదురుప్రశ్న వేశాడు ప్రిన్సిపాల్.

గిరీశం మాట్లాడలేదు — తనను అర్థం చేసుకోనట్లుగా ప్రిన్సిపాల్‌వైపు చూసాడు.

'పాపం! అమ్మాయిలు వేస్తామంటే మనం అబ్జక్ట్ చేయుటం ఏమీ బాగాలేదు. పార్టిసిపేట్ చేయమని బతిమాలుతున్నప్పటికినీ కొన్ని కాలేజీలలో ముందుకు ఆడపిల్లలు ఫ్రీగా మూవ్ కావటంలేదు. మన కాలేజీలో ఈ పరిస్థితికి ఆనందించాలి. ఒకతడవ అవమానింపబడినప్పటికినీ లెక్కచేయకుండా ముందుకు వచ్చారంటే— హర్షించాలి. కాబట్టి'....ప్రిన్సిపాల్‌గారు నవ్వుతూ గిరీశం మొహంలోకి చూశారు.

—'మీ ఇష్టం సార్! నాకు వాళ్ళ నాటకాన్ని వేయనీయకుండా ఏదో బావుకుందామని లేదు. ఒకవేళ ఆ ఉద్దేశ్యమే నాకుందని మిస్. శిరీష అనుకున్నట్లయితే ఆమె పూర్తిగా పొరబడింది' శిరీషవైపు చూస్తూ ప్రిన్సిపాల్‌కు చెప్పాడు గిరీశం

శిరీష ఏమీ మాట్లాడలేదు కానీ అతనివైపు చూసి తలవంచుకుంది

'మీ యిద్దరికీ రాజీకుదిరినట్లేగా'— ప్రిన్సిపాల్‌గారు అన్నారు — వారిద్దరినీ చూస్తూ కండ్లజోడు దాటుచేసుకుని ఆయనకండ్లు నవ్వుతున్నాయి.

'రాజీ కేముందండీ ఇందులో' గిరీశం నవ్వాడు —ఓర కంటితో — నవ్వుతున్న గిరీశాన్ని పరీక్షగా చూసింది శిరీష

ఇద్దరూ సెలవుతీసుకుని గదిబయటికి వచ్చేసారు.

'మీ కోపం పోయినట్లేనా—?' నవ్వుతూ అడిగాడు గిరీశం.

శిరీష సిగ్గుపడింది—

'మీరు—తతిమ్మా యాక్టర్సుకు చెప్పి ప్రిపేర్ అవండి — ఇవ్వాళ రెండునాటకాలు ఉంటాయి' అన్నాడు గిరీశం అక్కడినుంచి వెళ్ళిపోబోతూ—

'థాంక్స్' అన్నది ఆమె.

రెండు అడుగులువేసిన గిరీశం ఏదో జ్ఞాపకమొచ్చి వెనక్కితిరిగి శిరీషతో—'మాట' అన్నాడు— ఆమె అతనిదగ్గరికి వచ్చింది.

—'చూడండీ— నాటికలోకి కావల్సిన పరికరాలూ— తతిమ్మా సరంజామా అంతా తెప్పించాలిగా' అన్నాడు గిరీశం.

అవునన్నట్లుగా ఆమె చూసింది.

—'లిస్టువేసి ఇవ్వండి — నేను ఇక్కడే వెయిట్ చేస్తుంటాను' అని అతను అక్కడ ఆగిపోయాడు.

తిరిగి ఇంకో కతడవ ఆమె కృతజ్ఞతలు చెప్పి వెయిటింగ్‌రూమ్‌వైపు నడిచింది.

గదికి చేరుకొని వెనక్కితిరిగింది శిరీష.

గిరీశం నవ్వుతూ ఆమెవైపుచూస్తూ అక్కడ నిల్చొనివున్నాడు. సిగ్గుతో ఆమె లోపలికి వెళ్ళింది— లిస్టును తయారుచేయటానికి.

సాయంకాలం నాలుగు గంటలయింది. రంగురంగుల తోరణాలతో, పెద్దపెద్ద లైట్లతో, కళాశాల కళకళలాడుతూవుంది. బయటి ప్రేక్షకులు ఇంకా ఎవరూ రాలేదుకానీ విద్యార్థులు మాత్రం అప్పటికే వచ్చి జట్లుకట్టుకొని పచార్లు చేస్తున్నారు. కొంతమంది ఎగ్జిబిషన్ థియేటర్‌లో అమర్చిన పరికరాలనూ, వింతవింత వస్తువులనూ చూస్తూ ఆనందిస్తున్నారు. విద్యార్థి వాలంటీర్లు కోలాహలంగా అటూయిటూ తిరుగుతూ — అప్పటికి వచ్చిన కొద్దిమంది అతిథులను ఆహ్వానించి వారికి సీట్లు చూపిస్తున్నారు. కొంతమంది క్యాంటీన్‌లోకి వెళ్ళి కాఫీ ఫలహారాలను సేవిస్తున్నారు—

ఇవేమీ పట్టనట్లుగా — దూరంగా విసిరేసినట్లుగా — ఒకమూల పదిమందిమాత్రం దీర్ఘంగా చర్చించుకుంటున్నారు. వారు ఆలోచించే విషయం —'ఈరోజు ఆడపిల్లల నాటకం ఉంటుందా? ఉండదా?'

ఇంతలో అటుప్రక్కగానున్న గేటులోంచి రిక్షా వచ్చింది అందులోంచి గిరీశం దిగాడు. నల్లరంగు సూటులో అతను నిండుగా ఉన్నాడు.

మూలగా సమాలోచనలు చేస్తున్న పదిమందిలోంచి ఒకతను 'అతన్ని అడిగితే సరిపోతుందిరా!'

అన్నాడు— రిక్షాలోంచి దిగిన గిరీశాన్ని చూపిస్తూ.
గుంపు గిరీశంవైపు కదిలింది. స్టేజీలోకి అడుగుపెట్టబోతున్న గిరీశం వీరిని చూసి ఆగిపోయాడు
'ఏమిటండీ?' అన్నాడు నవ్వుతూ—
గుంపులోని నీలం రంగు సూటువ్యక్తి— కాస్త సందేహిస్తూ 'ఇవ్వాల్టి నాటకాలు ఏమిటండీ?' అని అడిగాడు.
—'పుణ్యానికిపోతే'.... మనవిద్యార్థులు వేస్తున్న నాటకం — ఇహ అని ఏదో చెప్పబోయేడు గిరీశం.
'....ర్థినులు వేసేనాటిక ఏమీ లేదాండి?' గిరీశం మాటలను మధ్యలో తుంపుతూ ఒకకుర్రాడు అడిగాడు.
అతని జోకుకు — అర్థం అయినా కాకపోయినా అందరూ ఘొల్లున నవ్వారు.
తెచ్చిపెట్టుకోలు నవ్వుతో గిరీశం '—ఉంటుందనుకుంటానండీ!' అన్నాడు.
'భలే! మనకు మంచి కాలక్షేపం' అని ఇందాకటి కుర్రాడే అన్నాడు.
గిరీశం అనుమానంగా ఆగుంపువైపు చూశాడు
అక్కడినుంచి ఆమూక కదిలిపోయింది.
రెండు నిముషాలు—వారిని చూస్తూ అక్కడే నిలబడిపోయాడు. కాసేపయినతరువాత తెప్పరిల్లినట్లుగా — అక్కడినుంచి కదిలి స్టేజీలోకి వెళ్లిపోయాడు గిరీశం.
ఆరుగంటలకు కళాశాల ఆవరణఅంతా జనంతో క్రిక్కిరిసిపోయింది — వేసినకుర్చీలు నిండిపోయి కొంతమంది అతిథులుగూడా వెనకాల నిలబడ్డారు. అంతమందిని అంతకుముందెన్నడూ కళాశాల ఆడిటోరియం చూడలేదు.
ప్రత్యేకంగా సందేశం ఇవ్వటానికి వచ్చిన ముఖ్య అతిథి ధారావాహికంగా మాట్లాడుతున్నాడు— ప్రేక్షకులకు నచ్చినమాట అతని నోటినుంచి వెలువడగానే — వారు విపరీతమయిన హర్షధ్వానాలతో సంతృప్తిని వెల్లడిస్తున్నారు.
గిరీశం మాత్రం గ్రీన్‌రూమ్‌లో ఉన్నాడు. అక్కడ నటులందరూ రంగులువూసుకుని—స్టేజీ ఎక్కటానికి తయారవుతున్నారు. ప్రక్కగా వున్న రెండుగదుల్లో ఒకటి నటులకు—రెండవది నటీమణులకు గ్రీన్‌రూమ్‌గా ఏర్పాటుచేశారు మొదట ఆడపిల్లలనాటకం.
గిరీశం కూర్చున్నదగ్గరికి శిరీష మేకప్ వేసుకొని వచ్చింది. ఆమె ఈనాటికలో 'లేడీడాక్టరుగా' నటిస్తుంది. తెల్లని చీరమీద తెల్లని లాంగుకోటు వేసుకుని, స్టెతస్కోపు మెళ్లో తగిలించుకుంది' గుండ్రని రింగులు ఆమె చెవులకు వేళ్లాడుతున్నాయి. లేడీడాక్టర్ వేషానికి ఆమె బాగా నప్పిపోయింది.
గిరీశంతో 'ఎట్లావుందండీ మేకప్'? అన్నది చిరునవ్వుతో—గిరీశం తలెత్తి ఆమెను చూశాడు. నవ్వుతూ బాగుందన్నట్లుగా తలవూపాడు ప్రక్కనే వున్న కుర్చీలో ఆమెగూడా కూర్చొంది.
'ఛీఫ్ గెస్టు' ఉపన్యాస మయినతరువాత— ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ జరిగింది. రకరకాల వేషాలను ప్రేక్షకులు చూసి బాగా ఆనందించారు. తరువాత 'లైటుమ్యూజిక్ కాంపిటీషన్' బాగా పాడినవాళ్ళను మెచ్చుకోవటం—గొంతు చీరపోయి

వార్షికోత్సవం

అపస్వరాలను పలికించినవాళ్ళను, 'దిగిపోరా నాన్నా!' అని పరిహసించటం—ఇది! ఇవ్వన్నీ అయిన తరువాత— గేమ్సు — స్పోర్ట్సులలో గెలిచిన వాళ్లకు —వచ్చిన అతిథివేత బహుమతులు పంచిపెట్టించారు.
ఇంతవరకూ కార్యక్రమాలన్నీ బాగా విజయవంతమయ్యాయి. ఇహ మిగిలినవల్లా రెండు నాటికలు — అందులో అందరూ అమితోత్సాహంతో ఎదురుచూసేది 'ఆడపిల్లల నాటిక' కోసం.
పదినిముషాలలో నాటిక మొదలుపెట్టారనగా —గిరీశంగొంతుక మైకులో ప్రతిధ్వనించింది— గోల తగ్గింది—అందరూ నిశ్శబ్దం.
'అతిథులారా! సోదర సోదరీమణులారా!
మీరంతా శ్రమతీసుకొని, మా కళాశాలకు విచ్చేసి, మా బ్యానర్‌క్రింద నిర్వహింపబడుతున్న నాటికలు చూడటానికి ప్రదర్శిస్తున్న అమితో

"ఉన్న నాలుగు రాళ్లు అయిపోయాయి ఇప్పుడు డబ్బుతె స్తేనే పొయ్యిలో పిల్లి లేస్తుంది." దొంగ పెళ్లాం మొగుడుతో మొరపెట్టుకుంది.
"సరేలే! బ్యాంకు మూసే వరకు కాస్త ఓపిక పట్టు" దొంగ గొణిగాడు.

ఎ. గణేష్‌బాబు (రాజమండ్రి)

త్సాహానికి — యునోసియేషన్ తరఫున నాకృతజ్ఞతలు—
ఇప్పుడు—మా కళాశాల విద్యార్థినులు పాల్గొంటున్న నాటిక ప్రదర్శింపబడబోతోంది. కొంతమంది సోదరవిద్యార్థులకు నామనవి—నిరుడు వార్షికోత్సవాలలో జరిగినగొడవలనుకూడా లెక్కచేయకుండా విద్యార్థినులు ముందుకువచ్చి తిరిగి ఇంకొకసారి నాటికలలో పాల్గొనబోవటం—హర్షించదగ్గ విషయం — మనకళాశాల పేరుప్రతిష్ఠలకు నిరుడుజరిగిన అల్లరులు— చెరిగిపోని మచ్చను కల్పించాయి. ఈ సంవత్సరం — అటువంటివి ఏమీ జరుగవని నే ననుకుంటున్నాను.
ఆడపిల్లల నాటకానికి అల్లరిచేయకుండా కూర్చోవటం — మననిమనం గౌరవించుకోవడం అని నేను మనవిచేస్తూ — నిశ్శబ్దంగా నాటికలను చూసి— మన యువనటులకు ప్రోత్సాహమిస్తారని ఆశిస్తూ ముగిస్తున్నాను.'
మృదువుగా ధ్వనించి గిరీశం గొంతుక ఆగిపోయింది.

తిరిగి నిశ్శబ్దం ఆ ప్రదేశంమంచి జారుకున్నది
స్టేజీకి ప్రక్కగా అమర్చిన డోర్‌లోంచి గిరీశం బయటకు వచ్చాడు. తెర విచ్చుకుంది. ఆత్రంగా అందరూ అటువైపుచూసారు. —'శిరీష లేడీ డాక్టర్‌వేషంలో పేషెంటును పరీక్షిస్తున్నది—' హాస్పిటల్‌గదిగా అమర్చిన ఆసెట్ చూడ ముచ్చటగా వుంది. శిరీష ఆవేషంలో మరింత అందంగా వుంది, జనం కన్నార్పకుండా నాటకాన్ని చూడటంలో మునిగిపోయారు. గిరీశం అందరివైపూ ఒకసారి చూసి, తృప్తిగా నిట్టూర్చి వెనక్కి వెళ్ళిపోయాడు.
అర్ధగంట చాలా హాయిగా నడిచింది నాటిక. అందరూ కథలో లీనమయ్యారు. పాత్రధారిణులందరూ అతికినట్లుగా సరిపోయారు. ముఖ్యంగా శిరీష చాలాబాగా నటిస్తున్నది
ఎక్కడినుంచో 'ఢాం' మని బాంబు పేలింది.
ఉలిక్కిపడి ప్రేక్షకులందరూ వెనక్కితిరిగి చూశారు.
యాక్టర్ల డైలాగులు—భయంతో తొప్పిపోయి స్పష్టంగా రాలేదు.
ఘొల్లుమంది వెనకవైపుగా నిల్చొని నాటికను చూస్తున్న ఒకరౌడీ—మూక.
—గిరీశం అటువైపుగా పరుగెత్తాడు.
మళ్ళీకాసేపు నిశ్శబ్దం. భయపడిన విద్యార్థినులు ధైర్యాన్ని పుంజుకొని తిరిగి డైలాగులుచెప్పటం మొదలుపెట్టారు. ప్రేక్షకులతలలు తిరిగి స్టేజీవైపు మరిలాయి.
గిరీశం చీకట్లో తమప్రక్కనే వున్నాడన్న సంగతి ఆగుంపు గమనించలేదు. ఒకసర్కిల్‌లాగా ఆగుంపు నించునివుంది. మధ్యలో నీలిరంగుసూటువ్యక్తి నిల్చొనివున్నాడు. అందరికీ సైగచేసి అతను అగ్గిపుల్లగీసి—ఎవరికీ కనబడకుండా వారికి మధ్యలో వున్న బాంబుకు అంటించటానికి క్రిందకు వంగాడు.
ఈసారి బాంబుపేలలేదుగానీ — అతని వెంపపేలిపోయింది. అతను విభ్రాంతుడయిపోయాడు— గిరీశం అతని కోటుకాలరు పట్టుకుని బరబరా బయటికి గుంజుకోపోయాడు— వెనకగా కూర్చున్న ప్రేక్షకులను ఈ అల్లరి కాస్త భంగపరిచింది కానీ—ముందున్నవారికి అసలు ఏమీ తెలియదు.
గిరీశం ఆ వ్యక్తిని ఎడాపెడా గుద్దాడు. కసిగా 'రాస్కెల్!' అంటూ అతనిజుట్టు పట్టుకోబోయాడు— వెనకవాటుగా గిరీశంమీద ఆవిద్యార్థి అనుచరబృందం పడింది.
ఒకరుకాదు — ఇద్దరుగాదు— గిరీశం తట్టుకొని దెబ్బకుదెబ్బ తీయటానికి—పదిమంది.
దారుణంగా బాదారు గిరీశాన్ని—బాగాకొట్టి అతన్ని అక్కడ వదిలేసి పలాయనం చిత్తగించారు.
అసలే బడలికగావున్న గిరీశం ఈ దెబ్బలతో పూర్తిగా ఢీలాపడిపోయాడు. నాటిక జరుగుతున్న ఆడిటోరియంలోకి తూలుతూవెళ్లాడు.
ఆడపిల్లల నాటికలో ఆఖరిసీనుకూడా అయిపోయింది.
గిరీశం కళ్ళముందు మసకగా తెరవాలటం కన్పించింది. ★